విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 24 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 7 మంగళవారం మే 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE -24 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 7 TUESDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00

# జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి.. ఎన్డీయే గెలుపును ఎవరూ ఆపలేరు: చంద్రబాబు



అనకాపల్లి: ఎన్డీయే గెలుపును ఎవరూ ఆపలేరని, అవినీతి వైకాపా ప్రభుత్వం ఇంటికెళ్లడం ఖాయమని తెదేపా అధినేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అధికారం ఉందని విర్రవీగిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. 2047లో వికసిత్ భారత్.. మోదీ లక్ష్యమైతే.. వికసిత్ ఆంధ్రప్రదేశ్.. తన లక్ష్యమన్నారు. అనకాపల్లిలోని రాజుపాలెంలో నిర్వహించిన కూటమి బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. కూటమి మ్యానిఫెస్టో ముందు వైకాపా మ్యానిఫెస్టో వెలవెలబోయిందన్నారు. 25 లోక్‌సభ, 160 శాసనసభ సీట్లలో కూటమిదే విజయమన్నారు. పోలవరం పూర్తి చేసేందుకు, అమరావతి నిర్మాణ కోసం, తెలుగు భాషను కాపాడేందుకే మూడు పార్టీల కలయిక అని వివరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. ప్రజల భూముల పత్రాలపై జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఎంత డబ్బు ఖర్చుపెట్టినా జగన్ ఓడిపోవడం ఖాయమన్నారు. మోదీ గ్యారంటీలు, కూటమి మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్రం సాయంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. "వైకాపా ఉత్తరాంధ్ర ద్రోహి. సాగునీటి ప్రాజెక్టుల కోసం తెదేపా హయాంలో రూ.2,500 కోట్లు ఖర్చుపెడితే, జగన్ ప్రభుత్వం కేవలం రూ. 500 కోట్లు మాత్రమే ఇచ్చింది. తెదేపా అధికారంలో ఉంటే ఇప్పటికే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తయి ఉండేవన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకొని ఇక్కడి ప్రజలకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. అధికారంలోకి రాగానే ఇప్పుడున్న రూ.3 వేల పింఛన్‌ను రూ. 4వేలకు పెంచుతాం. ఏప్రిల్ నుంచే దానిని అమలు చేస్తాం. లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛను అందిస్తాం. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే. ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దుపై రెండో సంతకం పెడతా. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల ఆర్థిక సాయం చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు.

# వైకాపాది అవినీతి మంత్రం.. ఎన్డీయేది అభివృద్ధి మంత్రం



అనకాపల్లి: వైకాపాది అవినీతి మంత్రం అయితే.. ఎన్డీయేది అభివృద్ధి మంత్రమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అనకాపల్లి జిల్లా రాజుపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో శాండ్, ల్యాండ్, మద్యం మాఫియా పాలన సాగుతోందని, ఈ దోపిడీ నుంచి విముక్తి కల్పించేందుకు ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందన్నారు. "అనకాపల్లి నుంచి అనంతపురం వరకూ ఆరులేన్ల జాతీయ రహదారి నిర్మించాం. రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నం వరకూ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో ఉంది. కోల్‌కతా నుంచి చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ఈ ప్రాంతం మీదుగా వెళ్తుంది. 2014 వరకు 4వేల కి.మీ జాతీయ రహదాలు ఉంటే.. ప్రస్తుతం 8వేల కి.మీ.లకు చేరాయి. ఎన్డీయే ప్రభుత్వం ఏపీలోని యువత కోసం పనిచేస్తోంది. ట్రిపుల్ ఐటీ, ఐసర్, ఐఐఎం లాంటి జాతీయ విద్యా సంస్థలు ప్రారంభించాం. పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ పార్క్ ప్రతిపాదించాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు రూ.వెయ్యి కోట్ల సాయం అందించాం. వైకాపా మంత్రం అవినీతి. ఎన్డీయే మంత్ర అభివృద్ధి. అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆటంకాలు కల్పిస్తోంది. విశాఖ రైల్వేజోన్ మంజూరు చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం భూమి కూడా ఇవ్వడం లేదు. ఏపీ కోసం కేంద్ర అనేక కార్యక్రమాలు చేపట్టింది. పేదల కోసం 21లక్షల పీఎంఏవై గృహాలు మంజూరు చేస్తే.. వాటిలో సగం కూడా వారికి ఇవ్వలేదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టులు వైకాపా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. ఈ ప్రాజెక్టులను వైయస్సాఆర్ ప్రారంభించారు. తండ్రి వారసత్వం తీసుకున్న జగన్ వాటిని పూర్తి చేయలేకపోయారు" "అనకాపల్లి చెరకు రైతులకు పెద్ద కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చాలా చక్కెర పరిశ్రమలు మూతపడి రైతులు ఆందోళన చెందుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు వచ్చాక చెరకు రైతుల జీవితాల్లో మాధుర్యం తెస్తాం. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడాన్ని ప్రోత్సహిస్తున్నాం. దీంతో దాదాపు రూ.8వేల కోట్ల వరకు చెరకు రైతులు లబ్ధి పొందుతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశాం. ఏపీలో కాంగ్రెస్ పోయి వైకాపా వచ్చినా మార్పులేదు. రెండూ అవినీతి పార్టీలే. పక్కనే ఉన్న కర్ణాటకలో ట్యాంకర్ మాఫియా, భూ మాఫియాతో ప్రభుత్వం నడుపుతున్నారు. ఏపీలో శాండ్, ల్యాండ్, మద్యం మాఫియాతో పాలన సాగిస్తున్నారు. ఈ దోపిడీ నుంచి ఆంధ్రప్రదేశ్‌ను విముక్తి చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఎన్నుకోవాలి. ఏపీలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాలను రక్షిస్తాం" అని మోదీ భరోసా ఇచ్చారు.

# కొంగు చాచి అడుగుతున్నా న్యాయం చెయ్యండి



కడప : లోక్సభ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన వైయస్ షర్మిల ప్రచార పర్వాన్ని దూకుడుగా కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అయిన వై.ఎస్ షర్మిల నిత్యం అధికార వైసిపిని, ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు. ఇక ప్రత్యర్థి పార్టీలైన టిడిపి, బిజెపిలపైన కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ప్రొద్దుటూరులో తన ఎన్నికల ప్రచారాన్ని సాగించిన వైయస్ షర్మిల మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు.

జగన్, చంద్రబాబుపై షర్మిల వ్యాఖ్యలు : న్యాయ యాత్ర పేరుతో ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్న షర్మిల ఏపీలో ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తుందన్నారు. ఓవైపు చంద్రబాబు మోడీని ప్రేమిస్తుంటే, మరోవైపు జగన్ కూడా మోడీనే ప్రేమిస్తున్నాడని, మొత్తంగా మోడీ కోసం ఇద్దరు పాకులాడుతున్నారని షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఇక బిజెపితో ఒకరు పొత్తుగా ఉంటే, ఇంకొకరు తొత్తుగా ఉన్నారని చంద్రబాబును, జగన్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.

గొడ్డలి అవినాష్ కావాలా.. మీ వైయస్సార్ బిడ్డ కావాలా?: ఏపీ ప్రత్యేక హోదాతో పాటు, కడప స్టీల్ ప్లాంట్ ను తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారు వైయస్ షర్మిల. కడప ఎంపీగా గొడ్డలి అవినాష్ రెడ్డి ఎన్నడైనా ప్రజలకు సేవ చేశాడా చెప్పాలని ప్రశ్నించారు. ఇక గొడ్డలి అవినాష్ కావాలా.. మీ వైయస్సార్ బిడ్డ కావాలా అని షర్మిల ప్రజలను ప్రశ్నించారు.

కొంగు చాచి అడుగుతున్నా .. ఉద్వేగంగా వైఎస్ షర్మిల : కొంగు చాచి అడుగుతున్న న్యాయం చేయండి అంటూ షర్మిల తనదైన శైలిలో ప్రజలతో ఉద్వేగంగా మాట్లాడారు. కడప ప్రజలు న్యాయం వైపు నిలబడాలని షర్మిల కోరారు. ప్రజా కోర్టులో న్యాయం కోసం జరుగుతున్న ఎన్నికలు కడప ఎన్నికలని పేర్కొన్న షర్మిల వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారికి ప్రజా కోర్టులో ఓటు ద్వారా శిక్ష వేయాలన్నారు.

జగన్ మోడీ వారసుడు : వైయస్సార్ తమ్ముడు వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారికి ఇంకా శిక్ష పడలేదు అంటే రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఏమిటని వైయస్ షర్మిల ప్రశ్నించారు. జగన్ మోడీ వారసుడని వైయస్సార్ వారసుడు కాదని, వైసిపి ఇంత అవినీతిలో కూరుకుపోయినా బిజెపి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. జగన్ బిజెపి తొత్తు కాబట్టే చర్యలు తీసుకోలేదన్నారు.

అర్ధరాత్రి గొడ్డలి రాజకీయాలు తనకు రావన్న షర్మిల : జగన్ ను చూసుకుని తెలంగాణ నేత కొండా రాఘవరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని 1000 కోట్ల రూపాయలు తాను తీసుకున్నట్టు రుజువులు ఉంటే బయట పెట్టాలన్నారు వైఎస్ షర్మిల. అవినాష్ మాదిరి అర్ధరాత్రి గొడ్డలి రాజకీయాలు తమకు తెలియదంటూ ఎద్దేవా చేశారు.

# యాదవ్‌ల కంచుకోటలో బిహార్ సీఎం నీతీశ్‌కు పరీక్ష..!

న్యూఢిల్లీ : బిహార్‌లో ఆ నియోజకవర్గం యాదవ్‌ల కంచుకోట. అక్కడ 1967 నుంచి యాదవేతరులు ఒక్కసారి కూడా గెలవలేదు. గతంలో లాలూ ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్ నేతృత్వం వహించిన ఈ స్థానం. ప్రస్తుతం బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌కు రాజకీయ పరీక్షగా నిలవనుంది. అదే మాధేపుర నియోజకవర్గం.

**ఒకప్పుడు ఆర్జేడీకి కంచుకోట..**

ఈ నియోజకవర్గంలో మొత్తం 14 లక్షలకుపైగా ఓటర్లు ఉండగా.. దాదాపు 5 లక్షల మంది యాదవ్‌లు, రెండు లక్షల మంది ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఇక్కడ ఆర్జేడీకి సంప్రదాయ ఓటు బ్యాంక్ ఎక్కువగా ఉండేది. 2009లో లాలూ యాదవ్ పక్కకు తప్పుకోవడంతో అది మారిపోయింది. అయితే.. 2014లో మోదీ సునామీలో కూడా ఈ స్థానాన్ని ఆర్జేడీ తిరిగి కైవసం చేసుకుంది. 2019లో మోదీ ఫ్యాక్టర్ కారణంగా యాదవ్ ఓటర్లు జేడీయూ అభ్యర్థి దినేశ్ యాదవ్‌వైపు నిలవడంతో గెలుపొందారు. ప్రస్తుతం ఆయనే మరోసారి ఆ పార్టీ తరపున బరిలో ఉన్నారు.



**నీతీశ్‌కు పరీక్ష ఎందుకంటే..?**

ఈ నియోజకవర్గంలో విజయం నీతీశ్ నాయకత్వానికి పరీక్షగా మారింది. సిటింగ్ ఎంపీగా ఉన్న దినేశ్ యాదవ్‌పై వ్యతిరేకత ఉందని.. ఆయనకు ప్రజల్లో పెద్దగా ఆదరణ లేదని భాజపా నేతలు చెబుతున్నారు. మోదీ ఆదరణ, రాజ్‌పుత్‌లు, ఓబీసీల మద్దతు భాజపాకు ఉన్నప్పటికీ.. యాదవ్‌ల నుంచి వ్యతిరేకత ఇక్కడ ఎన్‌డీఏ కూటమికి నష్టం కలిగించొచ్చని కమలం పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీంతో ఇక్కడ తమ అభ్యర్థిని గెలిపించుకోవడం బిహార్ సీఎంకు పరీక్షగా మారింది. తన ప్రభుత్వం పట్ల ప్రజల్లో మద్దతు ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది. "ఇక్కడ యాదవ్‌లు ఎక్కువ. వారంతా ఒకప్పుడు ఆర్జేడీ వైపు మొగ్గు చూపేవారు. కానీ.. 2009లో నీతీశ్ కుమార్‌కు ఉన్న ఆదరణతో జేడీయూ అభ్యర్థిగా శరద్ యాదవ్ గెలుపొందారు. 2019లో మోదీ పాపులారిటీతో దినేశ్ యాదవ్ విజయం సాధించారు. అయితే.. అప్పటి నుంచి చాలా మార్పులు వచ్చాయి. మంచి అడ్మినిస్ట్రేటర్ అనే ఇమేజ్ నీతీశ్‌కు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందా?" అనేదే ఇక్కడ ప్రశ్న అని ఓ భాజపా నేత పేర్కొన్నారు. అందుకే ఈ స్థానంలో విజయం బిహార్ సీఎంకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఇక్కడ ఆర్జేడీ నుంచి కుమార్ చంద్రదీప్ బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మూడో విడతలో భాగంగా మే7న పోలింగ్ జరగనుంది. 2019లో మొత్తం 40 సీట్లలో 39 గెలుచుకున్న ఎన్‌డీఏ కూటమి ఇప్పుడు గంగా నదికి దక్షిణ ప్రాంతంలో, రాష్ట్రంలో ఉత్తర భాగాన ఉన్న ప్రాంతాల్లో ఇండియా కూటమి మహాగఠ్‌బంధన్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది.

# ఏపీలో మహిళా ఓటర్ల నాడి..ఆ పార్టీకే జై కొడతారా...?



అమరావతి : ఏపీ రాజకీయాలు మరింత వేడెక్కాయి. పోలింగ్‌కు మరో వారం రోజులు మాత్రం సమయం ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. మరోసారి అధికారమే లక్ష్యంగా వైసీపీ అధినేత పావులు కదుపుతుండగా, జగన్‌ను గద్దె దించడమే ధ్యేయంగా కూటమి నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే ప్రజలు ఎవరి వైపు ఉన్నారనేది మాత్రం స్పష్టత రావడం లేదు. కొన్ని సర్వేలు వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పగా, మరి కొన్ని సర్వేలు కూటమి అధికారంలోకి వస్తుందని తేల్చాయి. సర్వేలు సైతం ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో స్పష్టంగా చెప్పకపోవడం విశేషంగా మారింది. అయితే ఏపీలో గెలుపు డిసైడ్ చేసేది మహిళా ఓటర్లే అనేది స్పష్టం అవుతోంది. రాష్ట్రంలో పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లే అధికంగా ఉండటంతో.. గెలుపోట ములలో వారే ప్రధాన పాత్ర పోషించనున్నారు. అందుకే ప్రధాన పార్టీలన్నీ కూడా మహిళలకే పెద్దపీట వేస్తూ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందిం చాయి. ముఖ్యంగా అధికార వైసీపీ మహిళా ఓటు బ్యాంక్ పై చాలా ఆశలు పెట్టుకుంది. కచ్చితంగా మహిళలంతా ఈసారి పూర్తిగా వైసీపీకే అండగా ఉంటారని పార్టీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన జగన్, మహిళలను ఆకట్టుకునే విధంగానే వివిధ సంక్షేమ పథకాలను ప్రకటించారు. ప్రతి పథకము తాలూకా సొమ్ములను నేరుగా వారి ఖాతాల్లోనే వేశారు. అమ్మ ఒడి, తల్లి దీవెన, జగనన్న వసతి దీవెన, ఇలా ఏ పథకమైనా, మహిళల ఖాతాలోనే సొమ్ములు జమవుతూ వస్తున్నాయి. అలాగే 36 లక్షల మంది కి ఇళ్ల పట్టాలు ఇవ్వడం వంటివి మహిళలను బాగా ఆకట్టు కున్నాయి. దీంతో మెజార్టీ మహిళలు వైసీపీతోనే ఉన్నారని ఆ పార్టీ నాయ ౹కులు చెబుతున్నారు. మరి మహిళా ఓటర్లు ఈసారి ఏ పార్టీకి పట్టం కడతారో చూడాలి.

# అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై బదిలీ వేటు



అమరావతి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాలోని పలువురు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు కొనసాగుతోంది. ఇటీవల ఎస్పీ అన్బురాజన్‌ను బదిలీ చేసిన ఈసీ..తాజాగా అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై వేటు వేసింది. తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఎన్నికల బాధ్యతలు అప్పగించొద్దని ఉన్నతాధికారులను ఆదేశించింది. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్షాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. వైకాపాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అన్బురాజన్‌ను ఈసీ బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో అమిత్ బర్దర్‌ను నియమించింది. మరోవైపు అనంతపురం అర్బన్ డీఎస్పీగా టి.వి.వి ప్రతాప్ కుమార్‌ను, రాయచోటి డీఎస్పీగా రామచంద్రరావును నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎడిటోరియల్

## ఈవీఎం వివాదం చల్లారేనా!

సార్వత్రిక ఎన్నికల రెండో దశ కూడా పూర్తికావస్తుండగా శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం ఈవీఎంల వినియోగంపై వచ్చిన వ్యాజ్యాలను తోసిపుచ్చింది. విపక్షాలను విమర్శించటానికీ, ఆరోపణలు సంధించటానికీ వచ్చే ఏ అవకాశాన్నీ వదులుకోని ప్రధాని నరేంద్ర మోదీ.ఇంకా అయిదు దశల పోలింగ్ జరగాల్సిన తరుణంలో మౌనంగా ఎందుకుంటారు? అందుకే కాంగ్రెస్ నాయకత్వంలోని విపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టన్నారు. ఈవీఎంలపై సందేహాలు రేకెత్తించిన పాపానికి క్షమాపణలు చెప్పాలని కూడా మోదీ డిమాండ్ చేశారు. దేన్నయినా సందేహించటం దానికదే పాపం కాదు. పాపమే అనుకుంటే బీజేపీ, కాంగ్రెస్ సహా దాదాపు అందరికందరూ ఆ పాపం చేసినవారే.ఒకటి రెండు పార్టీలు మినహాయిస్తే పరాజితుల ప్రథమ కోపం ఎప్పుడూ ఈవీఎంలపైనే. వరసగా 2004, 2009 ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పుడు బీజేపీ ఈవీఎంలనే తప్పుబట్టింది. 2012 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పుడు కాంగ్రెస్ కూడా ఆ పనే చేసింది. హ్యాకర్ల ద్వారా ఈవీఎంల సోర్స్ కోడ్ మార్చి అకాలీదళ్ తమ విజయాన్ని దొంగిలించిందని ఆరోపించింది. ఇక యూటర్న్‌ల సిద్ధ హస్తుడైన తెలుగుదేశం అధినేత చంద్రబాబుకైతే ఇలాంటి ఆరోపణలు మంచినీళ్లప్రాయం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పుడు ఈవీఎంలపైనే ఆయన ఆగ్రహం. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గినప్పుడు మాత్రం చప్పుడు చేయలేదు. మళ్లీ 2019 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలొచ్చాక ఈవీఎంలపై వీరంగం వేశారు. మధ్యలో ఈవీఎంలు దొంగిలించిన నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో మీడియా సమావేశం ఏర్పాటు చేయించి వాటిని తారుమారు చేయొచ్చని చూపించే ప్రయత్నం చేసింది కూడా చంద్రబాబే. మళ్లీ ఎన్‌డీఏ పంచన చేరినందువల్ల ఈవీఎంల వివాదంపై ఇప్పుడాయన కిక్కురుమనటం లేదు.ఇతరుల మాటెలావున్నా ప్రస్తుతం ఈవీఎంల వినియోగాన్ని సవాలు చేసిన సంస్థల్లో విశ్వసనీయతగల అసోసియేషన్ ఫర్ డెమాక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సంస్థ కూడా వుంది. కనుక ఈవీఎంలను సందేహించటం స్వప్రయోజనాల కోసమేనని భావించలేం. అదో పెద్ద నేరంగా పరిగణించలేం. అలాగని పేపర్ బ్యాలెట్ విధానం సవ్యంగా సాగిందా? పోలింగ్ బూత్‌లు చేజిక్కించుకుని, బ్యాలెట్ పేపర్లు గుంజుకుని తమ గుర్తుపై ముద్రలు వేసుకుని పెత్తందారులు చెలరేగిపోలేదా? రిగ్గింగ్ ఆరోపణలు వచ్చినప్పుడల్లా ఎన్నిసార్లు రీపోలింగ్ జరపక తప్పలేదు! ఈవీఎంల వల్ల ఈ జాడ్యం ఎంతో కొంత కట్టడి అయింది. నిమిషానికి కేవలం అయిదు ఓట్లు మాత్రమే వాటిల్లో నమోదయ్యే అవకాశం వుండటం వల్ల పోలింగ్ కేంద్రాలు ఆక్రమించిన దుండగులకు గతంలోని వెసులుబాటు పోయింది.వెనువెంటనే బలగాలు ఆ పోలింగ్ కేంద్రాన్ని చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే అవకాశం వుండటం వల్ల వారి ఆటలు సాగటం లేదు. 1982లో తొలిసారి ఈవీఎంలతో కేరళలో ఒక ఉప ఎన్నిక నిర్వహించారు. అయితే తగిన చట్టం లేకుండా ఈవీఎంల వినియోగం చెల్లదంటూ సుప్రీంకోర్టు ఆ ఎన్నికను రద్దు చేసింది. 1998లో ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కేవలం కొన్ని నియోజక వర్గాల్లో 45 ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారు. ఈవీఎంలపై తరచు ఫిర్యాదులు వస్తున్నందువల్ల వాటికి ప్రింటర్లను అనుసంధానించాలని 2013లో సుప్రీంకోర్టు ఆదేశించింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పరిమితంగా దాన్ని అమలు చేసినా... ఆ తర్వాత కాలంలో వీవీ ప్యాట్‌ల పూర్తిస్థాయి వినియోగం మొదలైంది.ఓటరు తనకు నచ్చిన గుర్తుకు ఓటేసిన వెంటనే ప్రింటర్‌పై ఆ పార్టీ పేరు, గుర్తు ఏడు సెకన్లపాటు కనబడే ఏర్పాటుచేశారు. ఆ వెంటనే ఒక స్లిప్‌పై అది ప్రింటయి దానికి అనుసంధానించిన బాక్స్‌లో పడుతుంది. పోలింగ్ సమయంలోనైనా, కౌంటింగ్ సమయంలోనైనా ఈవీఎంలను దేనితోనూ అనుసంధానించటం సాధ్యంకాదని... రిమోట్ కంట్రోల్, బ్లూటూత్, వైఫైలతో నియంత్రించటం కూడా అసాధ్యమని ఎన్నికల సంఘం పదే పదే చెబుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలైన బెంగళూరు బెల్, హైదరాబాద్ ఈసీఐఎల్ వీటిని ఉత్పత్తి చేస్తున్నాయి. పోలింగ్‌కు ముందు ఈవీఎంల తనిఖీకి అభ్యర్థులకు అవకాశం ఇస్తున్నారు. చిత్రమేమంటే ఈ ప్రక్రియపై ఓటర్లనుంచి ఎప్పుడూ ఫిర్యాదులు లేవు.ఇప్పుడు మళ్లీ బ్యాలెట్ పేపర్‌కు మళ్లాలన్న వినతిని తోసిపుచ్చటంతోపాటు వీవీ ప్యాట్ స్లిప్ లను ఓటర్లే తీసుకునేలా, పరిశీలించుకున్నాక వారే బ్యాలెట్ బాక్స్‌లో వేసేలా చూడాలన్న కోరికను సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించలేదు. ఈవీఎంల ద్వారా వెల్లడయ్యే ఓట్ల సంఖ్యనూ, వీవీప్యాట్ స్లిప్‌లనూ లెక్కించి రెండూ సరిపోలినప్పుడే ఫలితం ప్రకటించాలన్న పిటిషనర్ల వినతిని కూడా తిరస్కరించింది. అయితే పార్టీల గుర్తులను కంప్యూటర్ ద్వారా ఈవీఎంలలో లోడ్ చేయటానికి ఉపయోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను ఎన్నికల పిటిషన్లు పడిన సందర్భాల్లో పరిశీలించేందుకు అనువుగా 45 రోజులు భద్రపరచాలని ఆదేశించింది.అంటే ఇకపై ఈవీఎంలతో పాటు ఎస్ఎల్‌యూలు కూడా సీల్ చేసివుంచటం తప్పనిసరి. అలాగే రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఫిర్యాదుచేస్తే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ 5 శాతం ఈవీఎంలనూ, ఎస్ఎల్‌యూలనూ ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చు. అయితే ఫలితాలొచ్చిన ఏడు రోజుల్లో ఫిర్యాదులు చేయాలి. అలాగే వీవీ ప్యాట్ స్లిప్‌లు లెక్కించే యంత్రాలు సమకూర్చుకునే ఆలోచన చేయాలని ఈసీని కోరింది. ఏదేమైనా బాహాటంగా బయట పడిన సందర్భాలుంటే తప్ప ఈవీఎంలపై అనవసర రాద్ధాంతానికి ముగింపు పలకటం అవసరం. ఇందుకు బదులు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవటం ఎలా అన్న అంశంపై పార్టీలు దృష్టి సారించాలి.

# రైతులకు గోనెసంచులు ఇవ్వాలని కౌలురైతుల సంఘం డిమాండ్

భీమవరం,మే 6 (రాయల్ జర్నలిజం ): జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి గోనెసంచుల సమస్య తీవ్రంగా ఉన్నదని తక్షణం గోనెసంచులు ఇవ్వాలని చిరిగిపోయిన పాత సంచులు తొలగించి కొత్త సంచులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని పోడూరు, యలమంచిలి, నరసాపురం, పెనుమంట్ర, అత్తిలి మండలాల్లోని పలువురు కౌలురైతులతో గోనెసంచుల సమస్యపై మాట్లాడామని తెలుపారు. ప్రతీ గ్రామంలోను గోనెసంచులు అందడంలేదని, ఇచ్చిన సంచులు 40 శాతం చిరిగి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు.సమస్యపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి డి.ఎస్.ఓ తోమాట్లాగా జిల్లాలో కోటి సంచులు పైగా ఇచ్చామని చెబుతున్నారని అన్నారు. దీనిపై రామాంజనేయులు మాట్లాడుతూ ఇచ్చిన సంచుల్లో సగం సంచులు చిరిగి పోతున్నయాని, రైతుభరోసా అధికారులు కూడా అసలు రైతులకు ఇవ్వకుండా గోనెసంచులు మధ్యవర్తులకు ఇచ్చేస్తున్నారని దీంతో వారు నిల్వటాకు చేసి కావలసిన వారికి ఇస్తున్నారని ఆరోపిస్తూ అధికారుల దృష్టికి తిసుకెళ్ళారు. జిల్లాలో అధికారులు 7. 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేశారని, ఇప్పటివరకు 3.70 వేలా మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లోనే సంచుల కొరత తీవ్రంగా ఉంటే మిగతా రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణం రైతులందరికీ గోనెసంచులు ఇచ్చి ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు.

# ఊరు-వాడ కొట్టుకు జేజేలు: ప్రచార హెూరు...వైసీపీ జోరు....


తాడేపల్లిగూడెం,మే 6 (రాయల్ జర్నలిజం): తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో ఊరు-వాడ కొట్టుకు జేజేలు పలుకుతోంది. వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. యువత కేరింతలు కొడుతూ మోటార్ సైకిల్ పై జెండాల రెపరెపలతో ర్యాలీగా ఉరకలేస్తున్నారు. మహిళలు ఎక్కడికక్కడ ముందుకు వచ్చి అభ్యర్థి కొట్టుకు హారతులు ఇచ్చి, విజయ తిలకంతో ఘన స్వాగతం పలుకుతున్నారు. అనేక మంది ముందుకు వచ్చి మంత్రి కొట్టును పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుతున్నారు. ఇలా ప్రచారంలో ఎక్కడికి వెళ్ళినా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టుకు ఊరువాడ జేజేలు పలుకుతూ బ్రహ్మ రథం పడుతోంది. టిడిపి, జనసేన పార్టీలకు చెందిన పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. తటస్థంగా ఉండే పెద్దలు సైతం కొట్టుకు మద్దతు పలుకుతున్నారు. ఈ ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తామంటూ మాట ఇస్తున్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో పలు వార్డుల్లో సోమవారం జరిగిన వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఎన్నికల ప్రచారం పై రీతిన సాగింది. పట్టణంలోని 7,10,12,11,13,16, 15,14,17,19,20 వార్డుల్లో మంత్రి కొట్టు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పి అండ్ టి కాలనీలోని స్కేటింగ్ పార్కు వద్ద జనసేన కు చెందిన మహిళ నాయకురాలు భారీగా మహిళలతో ఊరేగింపుగా వచ్చి మంత్రి కొట్టు సత్యనారాయణ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమెకు పార్టీ కండువా వేసి మంత్రి కొట్టు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి ఏడవ వార్డు రాకెట్ పార్కు వద్దకు చేరుకున్నారు. అక్కడ పట్టింపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు బంగారు రాజు నాయుడు మంత్రి కొట్టు సమక్షంలో వైసీపీలో చేరారు. ఆయనకు కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆ ప్రాంతానికి చెందిన ప్రముఖులు మేడపాటి సత్యనారాయణ రెడ్డి వైసీపీలో చేరారు. ఈయనకు కూడా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం 10 వ వార్డు పాతూరు లోని చిన్న బలుసులమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అక్కడ మహిళలు, యువకులు మంత్రి కొట్టుకు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అనంతరం ప్రచార రథంపై నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పాతూరు లోని ప్రముఖ వ్యక్తి అయిన రైతు నాయకులు కర్రి సీతారామయ్య ఇంటికి చేరుకున్నారు. సీతారామయ్య మంత్రి కొట్టుకు ఘన స్వాగతం పలికారు. అక్కడ మంత్రి కొట్టు తో పాటు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, పాతూరు ప్రముఖులు రావుల శంకరం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు కొట్టు నాగేంద్ర తదితర ప్రముఖులు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దలు కర్రి



సీతారామయ్య మంత్రి కొట్టు విజయానికి పూర్తిగా సహకరిస్తారని మంత్రి కొట్టు, సీతారామయ్యల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ప్రకటించారు. అనంతరం అక్కడ నుంచి 12 వ వార్డు వినాయకుడి గుడి సెంటర్ కు చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం 11వ వార్డు సత్యవతి నగర్ బోర్డు వద్దకు చేరుకుని అక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులోనూ కొట్టు ప్రచారానికి ప్రజలు ఎదురొచ్చి స్వాగతం పలికారు. తీన్మార్ డప్పులు, డిజె సౌండ్ లు, అభ్యర్థి కొట్టుపై రూపొందించిన పాటలతో ఎన్నికల ప్రచారం హెూరెత్తింది. ఆద్యంతం జోరుగా హుషారుగా సాగింది. వైయస్సార్సీపి అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఎన్నికల ప్రచార హెూరు వైసీపీ జోరును తలపించింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయా వార్డుల ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయవంతమైన జానపద కళాజాత కార్యక్రమాలు: డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

ఏలూరు,మే 6 (రాయల్ జర్నలిజం ): రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంగా జానపద కళాజాత కార్యక్రమాలు జిల్లాంతా నిర్వహించామని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. సోమవారం ఏలూరు కేంద్రంగా పత్రిక ప్రకటన విడుదల చేసారు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాటల్లో వివరాలు ఇలా ఉన్నాయి. 2019 సర్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో 79.77% పోలింగ్ నమోదు కాగా ఏలూరు జిల్లాలో 83.75% ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో పట్టణ ప్రాంత ఓటర్లు అధిక శాతం ఓటు వేయడానికి ముందుకు రాకపోవడంతో 68.10% మాత్రమే పోలింగ్ నమోదయ్యిందని గణంకాలు వివరించారు. జిల్లాలో ఉన్న 1743 పోలింగ్ కేంద్రాలలో 409 కేంద్రాలలో తక్కువ పోలింగ్ నమోదు అయ్యిందని ప్రజాస్వామ్యంలో ఇది మంచి సాంప్రదాయం కాదని అందుకనే ఈసారి జిల్లా యంత్రంగం అప్రమత్తం అయ్యిందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు గత 80 రోజుల నుంచి జిల్లాలో పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా 2500 ఓటరు అవగాహనా కార్యక్రమాలు స్వీప్ లో భాగంగా చేపట్టామన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువ ఓటర్లు పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం అయితే పోలింగ్ శాతం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్నీ దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికలలో 92% ఓటింగ్ లక్ష్యంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్స్ టర్న్ అవుట్ ప్రణాళికను ఆమోదించారని అన్నారు. దానిలో భాగంగా జిల్లాలో పది లక్షల ఓటర్లు లక్ష్యంగా కీర్తి కల్చరల్ సొసైటీ వారి జానపదకళా బృందాలతో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

**ఎన్నికల పండుగకు తరలి రండి**

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో జిల్లాలోని 1743 పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, చలువ పందిళ్ళు, మినీ వైద్య శిభిరాలు, దివ్యంగుల కోసం ర్యాంపులు తదితర వసుతులతో పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు సిద్ధం చేసారని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. జిల్లాలో 16 లక్షల 38 వేల మంది ఓటర్లు ఉండగా, వారంతా ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవడానికి జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. మే 13, పోలింగ్ రోజు అందరికి ఎన్నికల పండుగని పోలింగ్ రోజు ప్రతి ఓటరు తప్పకుండ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఉద్యోగాలు, చదువుల నిమిత్తం దూర ప్రాంతాలలో ఉన్న ఓటర్లను పోలింగ్ రోజు తమ సొంత ఊర్లకు రప్పించి ఓటు వేయించాలని ఉద్దేశంతో 'అమ్మ పిలుస్తుంది' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించమని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

# వైసీపీని గెలిపించండి మీ నమ్మకాన్ని నిలబెడతాం

## నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

పాలకొల్లు ,మే 6 (రాయల్ జర్నలిజం ): జరగబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీ నమ్మకాన్ని నిలబెట్టి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. సోమవారం పాలకొల్లు నియోజకవర్గం లోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి తో కలిసి ఉమాబాల పూల పల్లి, కొమ్ముచిక్కాల, వేడంగి పాలెం, జిన్నూరు, వేడంగి, మట్టపర్రు, వర్ధిపర్రు, రావిపాడు, పెనుమదం, అప్పనచెరువు, మేడపాడు, ఆర్య పేట, యలమంచిలి, కలగంపూడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయా గ్రామాల ప్రజలు ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బ్రహ్మ రథం పెట్టారు. ఉమాబాల ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థిగా గోపిని ఎంపీ అభ్యర్థిగా తన్ను గెలిపించాలని కోరారు. పేదల కోసం జగనన్న అహర్నిశలు శ్రమించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప వ్యక్తి జగనన్నని మళ్లీ ఆయన్ని ముఖ్యమంత్రిగా మనందరం గెలిపించుకోవాలని అన్నారు. జగనన్న ఎదురుకోలేక చంద్రబాబు ఎన్డీఏ తో జతకట్టి కూటమి పార్టీ లేకమై అమలు కానీ నెరవేర్చలేని హామీలను ప్రకటించి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి తెర లేపుతున్నారు అన్నారు. జగనన్న మహిళల కోసం అమ్మ ఒడి, విద్య దీవెన, సున్న వడ్డీ, కాపు నేస్తం, బీసీ నేస్తం పథకాలు ప్రవేశపెట్టి మహిళ పక్షపతిగా జగనన్న నిలిచారన్నారు. ఎన్నికలు మహిళలంతా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని జగన్ అన్న గెలిపించాలని ఆమె కోరారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి చదువుకోవాలని విద్య వ్యవస్థలో ఎన్నడూ లేనివిధంగా పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు నేడు పథకం పేరుతో పాఠశాలలను అభివృద్ధి పరిచారని అలాగే ప్రతి విద్యార్థి తల్లి బ్యాంక్ అకౌంట్లో అమ్మ ఒడి పేరుతో నగదును ఇవ్వటం జరిగింది అన్నారు. చంద్రబాబు ఎప్పుడు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ఎన్నికలు వచ్చినప్పుడు చంద్రబాబుకు పేదలు మధ్యతరగతి ప్రజలు కనిపిస్తారని ఎన్నికలు అయిన తర్వాత ఆయన పని అయిన చూసుకుంటారని ఆరోపించారు. ప్రస్తుతం జగనన్న



ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్‌పిటిసి గుబ్బల తమ్మయ్య, ఎంపిటిసి పెద్దిరాజు, మండల కన్వీనర్ సుమంగళి ఎస్‌సి సెల్ అధ్యక్షులు పితాని చిన్నా, తొండ శ్రీను, నాగరాజు, వీరస్వామి, గణపతిరాజు, బల్ల రాజశేఖర్, కొండేటి రవి పి. పెద్దిరాజు, డిటిడిసి బాబు మరియు ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# టి.డి.పి కి బై బై... వైసిపి లోకి రై రై....

# కోనా గెలుపు గ్యారంటీ ??

- బాపట్ల తెలుగుదేశం పార్టీ కి వీస్తున్న ఎదురు గాలి
- ఒక్కొక్కరిగా పార్టీ ని వీడుతున్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు
- ప్రశ్నార్థకంగా మారిన వర్మ పరిస్థితి ??
- కోనా విజయం నల్లేరు పై నడకేనా ??



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 6 : బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కేవలం కోనా రఘుపతి తోనే సాధ్యం అని నల్లమోతువారి పాలెం సర్పంచ్ మాడా సుబ్రమణ్యం అన్నారు. నల్లమోతువారి పాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కోనా రఘుపతి ఆధ్వర్యంలో వైసిపి తీర్ధం పుచ్చుకున్నారు. అనంతరం భారీ ర్యాలీగా కోనా రఘుపతి స్వగృహానికి తన అనుచరులతో కలిసి వచ్చి దాదాపుగా ఐదు వందల మంది తో కలిసి 100 బైకులు, 16 ఆటోలు, 4 కార్లు లో తరలివచ్చి స్థానిక శాసన సభ్యులు కోనా రఘుపతి ని కలిసి. షుమారు 600 వందలకు పైగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ని వీడి వైసిపి తీర్ధం పుచ్చుకున్నారు. వీరందరికీ కోనా రఘుపతి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం వీరంతా కలిసి కోనా రఘుపతికి పూలదండ తో ఘనంగా సన్మానించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కు ఈ చేరికలు గట్టి ఎదురు దెబ్బే అని చెప్పుకోవాలి. నిన్న మొన్నటి వరకు నరేంద్ర వర్మ కు కుడి భుజం లా ఉన్న ఓ ప్రధాన నాయకుడైన మాడా నేడు హటాత్తుగా వర్మకు షాక్ ఇచ్చి వైసిపి తీర్ధం పుచ్చుకోవటం పార్టీ శ్రేణులను కలవర0లో ముంచెత్తింది. పార్టీలో ఓ ప్రధాన నాయకుడిని కోల్పోవటం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం ఎదురైందని పార్టీ నేతలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. నియోజకవర్గం లో మంచి పట్టున్న కాపుసామాజిక వర్గానికి చెందిన నాయకున్ని కోల్పోవటం తెదేపా కు ఎంతో నష్టం కలిగిస్తుందని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయ పడుతున్నారు. నియోజకవర్గం లో ఇంతవరకు ఏ నాయకుడు ఇంతమందితో కలిసి వచ్చి ఒక పార్టీలో చేరలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా మాడా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రం లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహనరెడ్డి పని తీరు ఎంతో బాగుందని, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని, బాపట్ల ను జిల్లా గా సాదించి, నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అంటే అ0దుకు కారణం కొనారఘుపతి అని కళ్ళార చూసి నిరుపేదల అభ్యున్నతికై పాటుబడే నా ఆశయానికి చేయూతనందించే వ్యక్తి కోనా రఘుపతే అనే అభిప్రాయానికి వచ్చానన్నారు. పేదలకు అండగా నిలిచే పార్టీ వైఎస్ ఆర్ సి.పి అని నమ్మిన తరువాత మా గ్రామ ప్రజలందరితో కలిసి చేర్చ్0చుకున్న పిదప ఈ నిర్ణయం తీసుకున్నామని, నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతం చేసి అత్యధిక మెజారిటీతో కోనా రఘువతిని గెలిపిస్తామని ఆయనన్నారు. ఈ కార్యక్రమం లో గరిగంటి కిరణ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొప్పలపూడి అప్పారావు, జలపేగు సురేష్, మండల పార్టీ మహిళా అధ్యక్ష్యురాలు కె.సునీత, తోట నాగా0జనేయులు, నందముడి శ్రీనివాసరావు, నందముడి ప్రభాస్, నక్రావుల కార్తిక్, దొడ్డక నాగేశ్వరరావు, బాపట్ల ప్రభాకర్, పెదగోల్లపాలెం సర్పంచ్ నాని, ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షంషేర్, ఎంపిటిసి బాజీ తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై బదిలీ వేటు



అమరావతి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాలోని పలువురు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు కొనసాగుతోంది. ఇటీవల ఎస్పీ అన్బురాజన్‌ను బదిలీ చేసిన ఈసీ..తాజాగా అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై వేటు వేసింది. తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఎన్నికల బాధ్యతలు అప్పగించొద్దని ఉన్నతాధికారులను ఆదేశించింది. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్షాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వైకాపాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అన్బురాజన్‌ను ఈసీ బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో అమిత్ బర్దర్‌ను నియమించింది. మరోవైపు అనంతపురం అర్బన్ డీఎస్పీగా టి.వి.వి ప్రతాప్ కుమార్‌ను, రాయచోటి డీఎస్పీగా రామచంద్రరావును నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇకపై మహిళా జూనియర్ కాలేజీ

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) రాయల్ జర్నలిజం పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మహిళా జూనియర్ కాలేజీ గా అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పెరలి జిల్లా పరిషత్ పాటశాల లో ఇంటర్మీడియట్ వరకు బాలికల కాలేజ్ కూడా నిర్వహించనున్నారు. దీనికి ప్రభుత్వం అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుంది. దీనిపై సముద్ర తీర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై ఎంతో కృషి చేసి తమ పిల్లలకు విద్యా దాత గా నిలిచిన కోనా రఘుపతి కి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు కోనా ను గ్రామ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి బాపట్ల శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# బాపట్ల అభివృద్ధికి కృషి చేస్తా



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 06 : బాపట్ల అభ్యున్నతికి ఎల్లవేళలా పాటుపడతానని బాపట్ల నియోజకవర్గ ఎన్డియే కూటమి అభ్యర్థి వేగేశన నరెంద్రవర్మ అన్నారు. ప్రచారంలో భాగంగా నరేంద్ర వర్మ పట్టణంలో గల 7, 8, 9 వార్డుల్లో పర్యటించారు. స్థానిక సమస్యలపై మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు. అన్ని వర్గాలకు మంచి జరిగేలా చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలను, రూపొందించారన్నారు, మహిళా అభ్యున్నతి, రైతులకు పంట సహాయం, పిల్లల చదువు, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, దివ్యాంగులకు నెలకు ఆరువేల రూపాయల ఫెంక్షన్, వృద్ధులకు ప్రతినెలా నాలుగు వేల రూపాయల ఫెంక్షన్, వాలంటీర్లకు పదివేల రూపాయల గౌరవ వేతనం అందించేందుకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేశారన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను ఎమ్మెల్యేగానూ, తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎంపీ అభ్యర్థి సతీమణి తెన్నేటి శిరీష, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ, టీడీపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మూడు పార్టీల అభిమానులు పాల్గొన్నారు.

# దళిత ఉద్యమకారిణి దాసరి లక్ష్మికి ఘన నివాళి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 06 : దళిత మహిళా ఉద్యమ నాయకురాలు దాసరి లక్ష్మీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రముఖ వ్యాపార వేత్త,జీ యస్ ఆర్ దేవలపర్స్ అధినేత గుంద్రేడి శివ అన్నారు. సోమవారం స్థానిక నారా చంద్రబాబు నాయుడు కళాక్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభలో గుంద్రెడ్డి శివ, దళిత నాయకులు డాక్టర్ చార్వాక, శీలం రోజాన్ బాబు ల నేతృత్వంలో దళిత మహిళా ఉద్యమ నాయకురాలు దాసరి లక్ష్మీ కి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షత వహించిన డాక్టర్ చార్వాక మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో ఏ ప్రాంత వారు అయిన వ్యక్తి గత సమస్యతో వచ్చిన,దళిత జాతికి మేలు జరుగుతుందని సమాచారం అందితే చాలు ప్రాంతానికి వెళ్లి దళిత మహిళా ఉద్యమ నేత గా బాపట్ల వాసులకు సుపచ్చరితమేనన్నారు.అదేవిధంగా ప్రముఖ వ్యాపార వేత్త జీ శివా మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిలిచి అనేకమందికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.అలాగే బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులకు ఆర్థిక సహాయం ను అందజేయడం ఆనందంగా ఉందని శివా పేర్కొన్నారు.అలాగే శాసన సభ అభ్యర్థులుగా ఉన్న వి కే యమ్ యస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్,బి ఎస్పీ పార్టీ యం ఎల్ ఏ అభ్యర్థి గుదే రాజారావు,స్వతంత్ర అభ్యర్థి కటికల శివభాగ్యరావు,చిలకలూరిపేట వి సి కే పార్టీ అభ్యర్థి ముత్తయ్య,జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వేంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి అర్ అంబెడ్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్,పఠాన్ రాజేష్,సీనియర్ కామ్రేడ్ మేకల ప్రసాద్, బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్,శాసన సభ అభ్యర్థులు జే డి శీలం, గంటా అంజిబాబు, దారా బాబురావు,దేవుని సేవకులు ప్రసంగిరావు,తదితరులు పాల్గొన్నారు.అలాగే జే డి శీలం మాట్లాడుతూ బాపట్ల లో దాసరి లక్ష్మీ తెలియని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదన్నారు.లక్ష్మీ నీ బట్టి మనకు ఒక సందేశం అందిస్తుందన్నారు.మనిషి బ్రతికి నంత కాలం వరకు గర్వం లేకుండా బ్రతకాలనీ గొప్ప సందేశం అందిస్తుందన్నారు. అలాగే గంటా అంజిబాబు మాట్లాడుతూ లక్ష్మీ స్ఫూర్తి తో మహిళలు ధైర్యం గా ముందుకు రావాలని కోరారు.దాసరి లక్ష్మీ సంతాప సభలో వచ్చిన వారందరూ కూడా నివాళులు అర్పించారు.అనంతరం సంతాప సభలో పాల్గొన్న సభ్యులు అందరికీ అన్న సంతర్పన కార్యక్రమం ను నిర్వహించారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 06 : సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. పిట్టలవానిపాలెం చందోలు గ్రామం, కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సోమవారం పరిశీలించారు. చందోలు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కర్లపాలెంలోని పోలింగ్ కేంద్రాలను చూశారు. గత ఎన్నికలలో పరిస్థితులు, అనుభవాలపై ఆరా తీశారు. స్థానిక ఓటర్లతో మాట్లాడారు. స్వేచ్ఛగా మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇలాంటి కేంద్రాలపై సూక్ష్మ పరిశీలకుల నిఘా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ కె.స్ఫూర్తి, తదితరులు ఉన్నారు. ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతర నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, వెబ్ క్యాస్టింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటైన రూములు, వాటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, పలు శాఖల అధికారులు, ఉన్నారు.

# సాంబన్నకు దన్నుగా మేము సైతం అంటూ వైసీపీ నేతలు

- అభివృద్ధి ప్రదాత ఏలూరి వెంట కలిసి వస్తున్న శ్రేణులు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఏలూరి
- అందరి గౌరవాన్ని పెంచుతా



రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 06 : అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి వెంట మేము సైతం అంటూ వైసీపీ నేతలు కార్యకర్తలు కదిలి వస్తున్నారు. సాంబన్నకు వెన్ను దన్నుగా నిలుస్తున్నారు. వైసీపీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలకు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి వేలాదిగా వైసీపీ శ్రేణులు సాంబన్న సమక్షంలో గ్రామాలకు గ్రామాలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభంజనం వీస్తుందన్నారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన నేతలందరి గౌరవాన్ని పెంచుతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కోసం తెలుగుదేశం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

# కోనా హ్యాట్రిక్ విజయం తథ్యం...!!

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 06 : బాపట్ల కు కోనా రఘుపతి చేసిన అభివృద్దే తనను తిరిగి గెలిపిస్తుందని కోనా రమాదేవి తెలిపారు. గత కొంతకాలంగా బాపతల్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి, శాసనసభ్యులు కోనా రఘుపతి కి మద్దత్తు గా పట్టణంలోని ప్రతి వార్డుకు తమ కోడలు కోనా అపురూప తో కలిసి కోనా రఘుపతి సతీమణి కోనా రమాదేవి విస్తృత ప్రచారం చేశారు. వారు నిర్వహించిన ప్రతి చోట ఆమెకు విశేష స్పందన లభించింది. పట్టణంలో ఆమె చేసే ఎన్నికల ప్రచారం చివరి రోజు పట్టణంలోని కొట్రా వారి వీధిలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు లోని ప్రతి గడపకు తిరిగి వైసిపి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలు మరియు బాపట్ల కు కోనా రఘుపతి చేసిన అభివృద్ధిని గురించి వివరించారు. కొట్రావారి వీధి తెలుగుదేశం పార్టీ కి ఎక్కువగా మద్దతుదారులు ఉన్న వార్డు అయినప్పటికీ వీరంతా కోనా రఘుపతి చేసిన అభివృద్ధికి కోనా వైపు మక్కువ చూపారు.





ఈ సందర్భంగా రమాదేవి మాట్లడుతూ అదే విధంగా రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తు కు వోటు వేసి కోనా రఘుపతిని గెలిపించాలని కోరారు. తద్వారా బాపట్ల నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే తిరిగి వైసిపి పార్టీ ని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ యే నాయకుడు చేయని రీతిలో బాపట్ల ను అభివృద్ధి చేసిన ఘనత కేవలం కోన రఘుపతి కే దక్కిందన్నారు. ఎన్నికల సమయం లో బాపట్ల ప్రజలకు బాపట్ల ను జిల్లా కేంద్రంగా చేసి తీరుతానని కోనా రఘుపతి ఇచ్చిన హామీని నెరవేర్చి తన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఎంతో కాలంగా సరైన వైద్య సేవలు లేక బాపట్ల ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, అటువంటి సమస్యను కోనా రఘుపతి శాసనసభ్యునిగా గెలిచిన వెంటనే బాపట్ల ఏరియా వైద్యశాలను ఎంతో అభివృద్ధి చేసి ఎంతో మెరుగైన వైద్యసేవలను ప్రజల చెంతకు చేర్చారన్నారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 06 : రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు ఉపాధి కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు. సోమవారం బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు నివాసం వద్ద బాపట్ల మండలంలోని మరుప్రోలు వారి పాలెం గ్రామం నుండి 25 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి గంటా అంజిబాబు యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటా అంజిబాబు మాట్లాడుతూ యువతకు అత్యంత ప్రాధాన్యత గానీ రాబోయే రోజుల్లో ఉపాధి కల్పించేది కానీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే అని ఆయన తెలియజేశారు. దేశ అభివృద్ధిలో యువత ఓ భాగమని అటువంటి యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించి ముందుకు నడిపించాలని ఆయన అన్నారు. బాపట్ల మండలంలో ఉన్న ప్రతి సమస్యను తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రతి సమస్యను పరిష్కరిస్తానని గంటంటా అంజిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, దాసు, బాబురావు, నేరుగా మరియదాసు,కట్టా సందీప్, తదితర మరుప్రోలు వారి పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అన్నదాతలకు అండగా ఉంటాం

- రైతుని దగా చేసిన వైసిపి ప్రభుత్వం
- ప్రజల ఆస్తుల్ని కాపాడే బాధ్యత మాదే
- పొత్తు స్ఫూర్తితో పని చేయాలి
- అడుగడుగునా సాంబన్నకు నీరాజనం
- గంగవరం పావులూరు బొల్లాపల్లి తాటివారిపాలెం ప్రచార సభల్లో ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం( పర్చూరు ) మే 06 : అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రైతు శ్రేయస్సు కోసం కట్టుబడి ఉన్నామని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం ఇంకొల్లు మండలం గంగవరం, పావులూరు, మార్టూరు మండలం బొల్లాపల్లి, తాటివారిపాలెం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రైతాంగాన్ని నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం దగా చేస్తుందని పేర్కొన్నారు. రైతుకి మద్దతు ధరల స్థిరీకరణ కోసం మూడు వేల కోట్లతో గిట్టుబాటు ధరలు కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడన్నారు. వరదలతో పంటలు నష్టపోతే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి వైసిపి పాలనలో రైతాంగానికి నెలకొందన్నారు. వైసిపి ప్రభుత్వ పెద్దలు గత ఐదు సంవత్సరాలుగా రైతులని ప్రజలని బానిసలుగా చూశారన్నారు. ప్రభుత్వ ఖజానా తన తాడేపల్లికి తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్నారు. సరైన వాటర్ మేనేజ్మెంట్ షెడ్యూల్ లేకపోవడం వల్ల సకాలంలో రైతుకు నీరు ఇవ్వ లేక పచ్చని పంట పొలాలను బీడు భూములుగా మార్చారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టా కి నీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుందని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం పోలవరాన్ని ఆపేసి పట్టిసీమ ని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు సొంత మద్యం పాలసీతో సొంత లిక్కర్ బ్రాండ్ల ద్వారా కోట్లు సంపాదించారన్నారు. రాష్ట్రంలో గంజాయికి అనధికార లైసెన్స్ ఇచ్చి యువతను నిర్వీర్యం చేసిందన్నారు. ఉన్నత చదువులు చదివిన యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారని పేర్కొన్నారు. మన బిడ్డలకి ఇలాంటి పరిస్థితులు తీసుకువచ్చిన జగన్ రెడ్డిని ఇంటికి పంపించే టైం వచ్చిందని తెలిపారు. ఇసుక గనులు మట్టి ఇష్టం వచ్చినట్లు దోచేశారన్నారని ప్రజల ఆస్తులు రక్షించాల్సిన ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకునేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చిందన్నారు. బాధ్యత లేని వ్యక్తులను ప్రజలు నమ్మవద్దన్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో తీసుకువచ్చామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పర్చూరు శాసనసభ కూటమి అభ్యర్థి తనను, బాపట్ల పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి గా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

**పొత్తు స్ఫూర్తితో పనిచేయాలి...**

తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అజెండా రాష్ట్ర భవిష్యత్తు కోసం పొత్తు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలన్నారు. మన పిల్లల్ని బంధువులను స్నేహితులని అందరిని ఎక్కడున్నా తీసుకువచ్చి ఓటు వేయించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పల్నాడులో యాదవ కమ్యూనిటీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడిని వైసీపీ రౌడీలు గొంతు కోసి చంపిన విషయం మీకు తెలిసిందేన న్నారు. అలాగే అమర్నాథ్ గౌడ అనే బాలుడిని నోట్లో గుడ్డలు పెట్టి పెట్రోల్ పోసి నిప్పంటించారని, ఇలాంటి రాక్షస పాలన అంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇలాంటి దౌర్జన్య కాండను సహించేదిలేదన్నారు. బీసీలందరూ ఏకమై కూటమి ప్రభుత్వాన్ని అధికారాన్ని తీసుకురావాలన్నారు.

**ఆర్థిక స్వావలంబన సాధించాలి**

బడుగు బలహీన వర్గాలు ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆర్థికంగా చితికి పోయి వెనకబడిపోయారన్నారు. ధరల పెరుగుదల పాలకవర్గం దుష్ట పరిపాలన, అవగాహన లేని పాలనే కారణం అని ధ్వజమెత్తారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఉ న్నాయన్నారు. ఈ కారణంగా ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. ప్రజల సంక్షేమానికి ఖర్చు చేశామని లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాడన్నారు. సంక్షేమం పేరుతో వేల కోట్లు దోచేశారన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి సబ్సిడీపై ఎరువులు ట్రాక్టర్లు యంత్ర పరికరాలు స్ప్రేయర్లు ఇచ్చామన్నారు. వైసిపి ప్రభుత్వంలో సబ్సిడీలు ఎత్తేసి రైతులు దగా చేశారని మండిపడ్డారు. ఎకరా రెండు ఎకరాల రైతులు ఎంతో ఆశతో పంటలు వేస్తే సకాలంలో పంటలకు నీళ్లు ఇవ్వ లేక పోవడం వల్ల ఆ పంటలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. విపరీతంగా ధరలు పెరిగిపోవడం వల్ల బ్రతకలేని పరిస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు.ఇటువంటి దయనీయ పరిస్థితి నుంచి ప్రజలని రాష్ట్రాన్ని గట్టి ఎక్కించాలనే సదుద్దేశంతో మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళా సాధికారత కోసం19-59 సంవత్సరాల ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.అలాగే ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. సామాజిక పింఛను మూడువేల నుంచి 4 వేల రూపాయలకు పెంచామన్నారు. దివ్యాంగుల పెన్షన్ 6000 ఇస్తామన్నారు. పెట్టుబడి నిధి క్రింద 20 వేల రూపాయలు తో పాటు సబ్సిడీపై ఎరువులు ట్రాక్టర్లు యంత్రాలు పరికరాలు ప్రతి రైతుకు అందిస్తామన్నారు. ప్రజల ఆస్తులు కాపాడాల్సిన ప్రభుత్వం వారి ఆస్తులను కొల్లగొట్టే పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. కొత్తగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రజల ఆస్తులకి రక్షణ లేకుండా చేశారన్నారు. మా సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ యాక్ట్ ని రద్దు చేస్తామని తెలిపారు.రైతులు ప్రజలు ఆర్థికంగా స్వావలంబన దిశగా పాలన సాగిస్తామన్నారు.

**పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు**

ఎన్నికల ప్రచారంలో తెదేపా జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. జనసేన బిజెపి తెదేపా కార్యకర్తలు అభిమానులు జై ఏలూరి నినాదాలతో హోరెత్తించారు. మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు.

## పట్టాలెక్కిన ఫస్ట్ ప్రైవేట్ రైలు! టిక్కెట్ ధరలు ఎలా ఉన్నాయంటే?

అమరావతి : దేశంలో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు రైల్ ప్రయాణాలు చేయడానికే ఇష్టపడుతుంటారు. ముఖ్యంగా సుదరూ ప్రయాణాలు చేయాలనుకునేవారికి రైల్వే ప్రయాణం ఎంతో సురక్షితం, సౌకర్యం అని భావిస్తుంటారు.భారతీయ రైల్వేలు భారత ప్రభుత్వ విభాగంలోకి వస్తాయి. భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తూ భారత రైల్వే రవాణా వ్యవస్థను నిర్వహిస్తుంది. రైల్వే టికెట్ తక్కువ.. సౌకర్యాలు ఎక్కువ అందుకే మిడిల్ క్లాస్ వాళ్లు ఎక్కువగా రైల్ ప్రయాణాలు చేస్తుంటారు. భారతీయ రైల్వేలు కార్పోరేట్ సంస్థ కానప్పటికీ ఈ మధ్య కాలంలో అదే స్థాయిలో నిర్వహణ శైలిని అలవర్చుకుంటుంది. తొలిసారిగా ప్రైవేట్ రైల్ పట్టాలెక్కింది. ఏ రాష్ట్రం.. టికెట్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. వివరాల్లోకి వెళితే..దేశంలో తొలిసారిగా ప్రైవేట్ రైల్ పట్టాలెక్కనుంది. కేరళ నుంచి ప్రైవేట్ రైలు సర్వీస్ తిరువనంత పురం నుంచి జూన్ 4న ప్రారంభం కానుంది. భారతీయ రైల్వే భారత్ గౌరవ్ యాత్ర ప్రాజెక్ట లో భాగంగా ఎస్ఆర్ఎంపీఆర్ గ్లోబల్ రైల్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి ప్రిన్సీ వరల్డ్ ట్రావెల్స్ ద్వారా ఈ కొత్త రైల్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అయితే టికెటింగ్ తో పాటు ఇతర సేవలు జరుగుతున్నప్పటికీ ఎస్ఆర్ఎంపీఆర్ ద్వారా రైలు, సిబ్బంది ఇతర సౌకర్యాలు అందించబడతాయని ప్రిన్సీ ట్రావెల్స్ డైరెక్టర్ దేవికా మీనన్ తెలిపారు. ఈ రైల్లో అన్ని వసతులు చాలా క్లాస్ గా ఉంటాయని.. ఒక్కసారి ఈ ట్రైన్ లో ప్రయాణం చేస్తే ఆ అనుభవమే వేరు అని అన్నారు.ఈ ట్రైన్ గోవా, ముంబై, అయోధ్యకు సర్వీసులు నిర్వహిస్తుంది. మొదటి ప్రయాణం గోవా.. ఇందుకోసం ముందుగా బుక్ చేసుకున్న ప్రయాణికులకు త్రివేండ్రం, కొల్లాం, కొట్టాయం, త్రిసూర్, కొజికోడ్, ఎర్నాకులం, కన్నూర్, కాసర్గోడ్ స్టేషన్లలో



ఎక్కవచ్చు. ఈ ట్రైన్ లో ఒకేసారి 750 మంది వరకు ప్రయాణం చేసే వెసులుబాటలు ఉంది. ఈ ట్రైన్ లో 2 స్లీపర్ క్లాస్ బోగీలు, 11 థర్డ్ క్లాస్ ఏసీ కోచ్, 2 సెకండ్ క్లాస ఏసీ కోచ్ లు ఉన్నాయి. ఎప్పటికప్పుడు ప్రయాణికులకు వైద్య నిపులు, 60 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈ ట్రైన్ లో ఆహారం, వై-ఫై సౌకర్యలు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ అందించబడుతుంది. ఈ ట్రైన్ లో సందర్శన స్థలాలు టూర్ ప్యాకేజ్ లో భాగంగా ఉంటాయి.నాన్ - ఏసీ స్లీపర్ లో 4 రోజులు గోవా ట్రిప్ కోసం, ఒక్కొ ప్రయాణికుడు రూ.13,999 చెల్లించాల్సి ఉంటుంది. 3 టైర్ ఏసీ అయితే రూ.15,150, 2టైర్ ఏసీ అయితే రూ.16,400 టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇక ముంబై ట్రిప్ కోసైం రూ.15,050, రూ.16,920, రూ.18,825 గా నిర్ణయించారు. అయోధ్య కోసం 8 రోజుల యాత్రకు రూ.30,550, రూ.33,850, రూ.37,150 గా చార్జీలు ఉన్నాయి. 10 ఏళ్ల వయసు లోపు పిల్లలకు టిక్కెట్టు ఫ్రీ.. ఆ పై వయసు పిల్లలకు హాఫ్ టికెట్. ఈ యాత్ర అయోధ్య,వారణాసి, ప్రయాగ్ రాజ్ లోని దేవాలయాలు, యాత్రా స్థలాలను కవర్ చేస్తుంది.


## రాహుల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన 181యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దాదాపు 181 యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ అందరూ ఉమ్మడి ప్రకటన చేశారు.దేశంలోని యూనివర్సిటీల్లో నియామకాల విషయంలో కేవలం ఆర్ఎస్ఎస్ వ్యక్తులనే భర్తీ చేస్తున్నారని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ముఖ్యంగా వైస్ ఛాన్సలర్ల నియామకానికి సంబంధించి రాహుల్ గాంధీ మెరిట్ ప్రాతిపదికన కాకుండా ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పుడు ఈ విషయంపై దేశంలోని 181 మంది విద్యావేత్తలు, వైస్ ఛాన్సలర్లు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. దేశంలోని యూనివర్శిటీల్లో రిక్రూట్‌మెంట్‌లు మెరిట్ ప్రాతిపదికన జరగడం లేదని, ఆర్ఎస్ఎస్ లింకుల ఆధారంగానే రిక్రూట్‌మెంట్‌లు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ ట్వీట్‌లు, ప్రకటనల ద్వారా తెలుసుకున్నాం.రాహుల్ గాంధీ చేసిన ఈ ప్రకటనపై వైస్-ఛాన్సలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, 'వైస్-ఛాన్సలర్లను చాలా కఠినమైన, పారదర్శక ప్రక్రియలో నియమిస్తారు. దీని కోసం సంబంధిత వ్యక్తి విద్యార్హత ఏమిటో చూడవచ్చు. యూనివర్శిటీని ముందుకు తీసుకెళ్ళడానికి తమకు పరిపాలన దక్షత ఉందా.. విద్యార్హతలేంటి.. వృత్తిపరమైన అనుభవం ఉందా అనేవి ఎంపిక ప్రక్రియలో ఇది పరిగణనలోకి తీసుకోబడుతుంది. ఇలాంటి ఊహాజనిత విషయాలు మాట్లాడవద్దని కోరుతున్నామని



లేఖలో పేర్కొన్నారు. వాస్తవాలు లేకుండా గందరగోళాన్ని వ్యాప్తి చేయవద్దంటూ సూచించారు.ఇలాంటి వదంతులు ప్రచారం చేయడం వల్ల విద్యా వాతావరణం చెడిపోతుందని విద్యావేత్తలు అన్నారు. వైస్ ఛాన్సలర్లు ఇలా రాశారు, 'మేము మెరిటోక్రసీని నమ్ముతాము. ఉన్నత విద్యకు ఇది అవసరం. గత కొన్నేళ్లుగా భారతీయ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్‌లో పురోగతిని ఉటంకిస్తూ, గత కొన్నేళ్లుగా అద్భుతమైన మార్పు వచ్చిందని వైస్ ఛాన్సలర్లు రాశారు. ఇప్పుడు మన యూనివర్సిటీల గ్లోబల్ ర్యాంకింగ్ మెరుగుపడింది. రాహుల్ గాంధీ ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా ఉన్నత విద్యాసంస్థల పరువు తీశారని విద్యావేత్తలు అంటున్నారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ఇలా చేస్తున్నారు.

## పసిడి ప్రియులకు స్వల్ప ఊరట.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..



అమరావతి : పసిడి కొనుగోలుదారులకు గుడ్ న్యూస్. ఈరోజు మార్కెట్లో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారం కొనేందుకు చాలా మంది ఉత్సాహం చూపిస్తారు.అయితే ప్రస్తుతం ఉన్న ధరలు కొనుగోలుదారులను నిరుత్సాహానికి గురిచేస్తున్నాయి. దీనికి కారణం అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పాడిన ఆర్థిక పరిస్థితులు, డాలర్ విలువలో మార్పు, స్టాక్ మార్కెట్లలో నెలకొన్న గడ్డుపరిస్థితులే అని అంటున్నారు నిపుణులు. ఈరోజు హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన తులం బంగారం ధర రూ. 71,820గా ఉంది. అదే 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం రేటు రూ. 65,840కు చేరింది. నిన్నటి ధరలతో పోలిస్తే తులంపై రూ. 10 తగ్గింది. ఇక కిలో వెండి ధర కూడా రూ. 86,400గా ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే కిలోపై రూ.100 తగ్గింది. దేశ వ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.

**24 క్యారెట్ల బంగారం ధర రూ.**

హైదరాబాద్ - రూ. 71,820
విజయవాడ - రూ. 71,820
బెంగళూరు - రూ. 71,820
ముంబై - రూ. 71,820
చెన్నై - రూ. 71,990

**22 క్యారెట్ల పసిడి ధర రూ.**

హైదరాబాద్ - రూ. 65,840
విజయవాడ - రూ. 65,840
బెంగళూరు - రూ. 65,840
ముంబై - రూ. 65,840
చెన్నై - రూ. 65,990

**కిలో వెండి ధర రూ.**

హైదరాబాద్ - రూ. 86,400
విజయవాడ - రూ. 86,400
బెంగళూరు - రూ. 82,500
ముంబై - రూ. 82,900
చెన్నై - రూ. 86,400

## పోలీస్‌ల నుంచి ఏ సమన్లు వచ్చినా తీసుకోవద్దు: బెంగాల్ గవర్నర్



కోల్‌కతా: తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఫిర్యాదుకు సంబంధించి కోల్‌కతా పోలీస్‌లు జారీ చేసే సమన్లను విస్మరించాలని పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్ రాజ్‌భవన్ సిబ్బందిని ఆదివారం ఆదేశించారు.గవర్నర్‌పై రాజ్‌భవన్ ఉద్యోగిని చేసిన ఫిర్యాదుపై కోల్‌కతా పోలీస్‌లు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిన తరువాత గవర్నర్ నుంచి సిబ్బందికి ఆదేశాలు జారీ అయ్యాయి.రాజ్యాంగం లోని ఆర్టికల్ 361 (2) మరియు (3) ప్రకారం రాష్ట్ర పోలీస్‌లు ఎట్టి పరిస్థితుల్లోను ఎలాంటి విధానాల ద్వారా నైనా గౌరవ ప్రదమైన గవర్నర్‌పై దర్యాప్తు చేసే అధికారం లేదని గవర్నర్ ఆనందబోస్ తన ఎక్స్ ఖాతా ద్వారా వివరించారు.గవర్నర్ లేదా రాష్ట్రపతిపై వారి పదవీకాలంలో నమోదైన నేరారోపణలపై ఏ కోర్టులోనూ విచారణ చేపట్టే అధికారం లేదని పేర్కొన్నారు. అలాగే ఎలాంటి అరెస్టులు చేయరాదని ఆయన పేర్కొన్నారు. మీడియా కథనాలు మాత్రం ఈ విషయంలో పోలీస్‌లు దర్యాప్తు చేయడానికి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. రాజ్‌భవన్ సిబ్బందిని వారు విచారిస్తారు. దర్యాప్తు బృందం రాజ్‌భవన్ నుంచి సిసిటివి ఫుటేజీని సేకరించాలని ప్రయత్నిస్తోంది. రాజ్యాంగం కల్పించిన రక్షణ మేరకు గవర్నర్‌ను పోలీస్‌లు దర్యాప్తు చేయవచ్చా అన్నది ప్రశ్నార్థకమే. దర్యాప్తులో భాగంగా కొన్ని రోజుల్లో కోల్‌కతా పోలీస్‌లు సాక్షులను విచారించే అవకాశం కనిపిస్తోంది. ఈమేరకు సిసిటివి ఫుటేజీ వివరాలను అందించాలని రాజ్‌భవన్ సిబ్బందిని పోలీస్‌లు అభ్యర్థించారు.రాజ్యాంగ రక్షణ కలిగిన గవర్నర్‌పై ఎలా దర్యాప్తు చేస్తారని అడగ్గా, ఏదైనా ఫిర్యాదు ముఖ్యంగా మహిళ నుంచి ఫిర్యాదు వస్తే దర్యాప్తు ప్రారంభించడమన్నది క్రమంగా జరుగుతున్న ప్రక్రియ అని పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. గవర్నర్ కార్యాలయంలో నియామకమైన ముగ్గురు రాజ్‌భవన్ అధికారులు, పోలీస్ అధికారికి హరే స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఆఫీసర్లు సమన్లు జారీ చేశారు. రాజ్‌భవన్ అధికారులు ఎవరూ ఈ దర్యాప్తుకు హాజరు కారు. కేవలం పోలీస్ అధికారి మాత్రమే హాజరవుతారు. వారిని మళ్లీ సోమవారం హాజరు కావాలని తాము కోరామని పోలీస్ అధికారి చెప్పారు. అప్పటివరకు దర్యాప్తు అన్న ప్రసక్తే లేదన్నారు.తనపై వచ్చిన ఆరోపణలను గవర్నర్ అసంబద్ధ డ్రామాగా వ్యాఖ్యానించారు. అవినీతిని బహిర్గతం చేయడం, హింసను అరికట్టడం తదితర తన కర్తవ్యం నుంచి ఎవరూ దూరం చేయలేరని గవర్నర్ పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ బాస్‌లకు శాంతింప చేయడానికి దర్యాప్తు ముసుగులో అనధికార, అక్రమ బూటకాలు సాగించాలనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ లోకి పోలీస్‌ల ప్రవేశాన్ని నిషేధించారు.

## ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. పోలింగ్‌కు ముందే ఒక రోజు సెలవు, ఆదేశాలు వచ్చేశాయి

అమరావతి : ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సంఘం శు భవార్త చెప్పింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలట్ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కల్పించగా..దీని కోసం ఒక రోజు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి బదిలీ.. మరో వారం రోజుల్లో ఎన్నికలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేస్తూ భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు 2024కి కేవలం ఒక వారం ముందు జరిగింది.రాజేంద్రనాథ్ రాష్ట్రంలో ఎన్నికలను నిర్వహించడానికి చురుకుగా పని చేస్తున్నారు. ఇంతలోనే డీజీపీ పదవి నుండి రిలీవ్ కావాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది.

# ఎంతమంది సెలబ్రిటీలు వచ్చిన పిఠాపురంలో గెలిచేది వంగ గీతానే యాంకర్ శ్యామల.!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలకు మరో ఎనిమిది రోజుల గడువు మాత్రమే ఉండడంతో రాజకీయ నాయకులు ప్రచారాలను జోరుగా కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే సినీ ఇండస్ట్రీకి చెందిన స్టార్ సెలబ్రిటీస్ సైతం ఎన్నికల ప్రచారాలలో పాల్గొంటూ తమ అభిమాన రాజకీయ నేతలకు మద్దతుగా నిలుస్తున్నారు. మరి ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు సినీ ఇండస్ట్రీ నుంచి మంచి ఆదరణ లభిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల మెగా హీరో వరుణ్ తేజ్ కూడా ప్రచారాలలో పాల్గొని తన బాబాయ్ కోసం మద్దతుగా నిలిచారు. అదేవిధంగా జబర్దస్త్ కమెడియన్స్ సుడిగాలి సుధీర్ హైపర్ ఆది , గెటప్ శీను జనసేన పార్టీ తరపున ప్రచారాలు చేస్తూ వస్తున్నారు.ఇక వైసీపీ విషయానికొస్తే ప్రముఖ యాంకర్ శ్యామల వైసీపీ పార్టీ తరపున ప్రచారాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ప్రచారాలలో భాగంగా శ్యామల పాల్గొనడం జరిగింది. గట్టి లీడర్ ను ఎదుర్కోవాలంటే ఆమాత్రం ఉండాలి% ప్రచారం ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన శ్యామల ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే న్యూస్ రిపోర్టర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం లో సినీ సెలబ్రిటీలు చాలామంది ప్రచారాలు చేస్తున్నారు. అయితే పిఠాపురం నియోజకవర్గంలో కేవలం వంగా గీత అనే మహిళను ఓడించడానికి ఇంతమంది అవసరమా అని అడగగా దానికి శ్యామల సమాధానం ఇస్తూ..వంగ గీత గారి రాజకీయ ప్రస్థానం చూసుకున్నట్లయితే ఆమె ఏ స్థాయి నుంచి ఏ స్థాయి వరకు పనిచేసారో అందరికీ తెలుసు. అలాగే ఆమె పనిచేసిన ప్రతి పదవిలోనూ ఆమె చేయగలిగినంత చేసి చూపించారు. అంతేకాక పిఠాపురం నియోజకవర్గం లో ఆమె గురించి ప్రజలందరికీ తెలుసు. మరి ఇలాంటి ఒక స్ట్రాంగ్ క్యాండిడేట్ ని ఎదుర్కోవాలి అంటే ఆ మాత్రం సపోర్ట్ కోరుకోవడంలో తప్పు లేదంటూ శ్యామల తెలియజేశారు. ఇక జబర్దస్త్ కు చెందినవారు ఇక్కడ ప్రచారాలు చేస్తున్నారంటే దానికి రకరకాల కారణాలు ఉండవచ్చు. వారిపై ప్రెషర్ కూడా ఉండవచ్చు. కానీ పిఠాపురం నియోజకవర్గంలో వంగ గీత గెలుపు మాత్రం ఖాయం అయిపోయింది , ఆమెని కొట్టడం ఇక ఏవరి తరం కాదంటూ శ్యామల తెలియజేశారు. దీంతో ప్రస్తుతం శ్యామల చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాలలో సంచలనంగా మారాయి.

# జగన్ దగ్గర పనిచేసిన అధికారి పరిస్థితే ఇలా ఉంటే.. చంద్రబాబు రీట్వీట్..!

అమరావతి :ఏపీలో ఎన్నికలకు వారం రోజులే గడువున్న నేపథ్యంలో వివాదాస్పద భూహక్కు చట్టంపై వైసీపీ వర్సెస్ విపక్షాల వార్ కొనసాగుతోంది. ఈ చట్టంతో ప్రయోజనం ఉంటుందని వైసీపీ చెప్తుంటే విపక్షాలు మాత్రం ఈ చట్టం ఉపయోగించుకొని జగన్ మీ భూములు లాక్కుంటారంటూ ప్రచారం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో గతంలో టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ఈ చట్టాన్ని సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యల వీడియోను వైసీపీ తాజాగా రిలీజ్ చేసింది. ఇదంతా సాగుతుండగానే మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.భూహక్కు చట్టంపై వస్తున్న విమర్శలకు కొనసాగింపుగా రాష్ట్రంలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ ఇవాళ ట్వీట్ చేశారు. తాను కూడా భూహక్కు చట్టం బాధితుడినే అన్నారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో తన తల్లి తండ్రుల భూముల మ్యుటేషన్ చేయించుకోలేకపోవడాన్ని ఆయన ప్రస్తావించారు. తన తల్లి తండ్రుల పేరు మీద ఉన్న పట్టా భూముల్ని వారి మరణం తర్వాత మ్యుటేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించారని ఆరోపించారు.దీనిపై స్పందించిన టీడీపీ అధినేత చంద్రబాబు పీవీ రమేశ్ ట్వీట్ ను రీట్వీట్ చేశారు. అంతే కాదు ఆయన వ్యాఖ్యల్ని జనానికి గుర్తుచేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ సీఎంఓలో పని చేసిన ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇదైతే ఇక సామాన్యుడి పరిస్థితి ఊహించండని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే మీ భూమి, మీ ఇల్లు, మీ స్థలం, మీ పొలం మీది కాదంటూ ప్రజలకు సూచించారు.అంతకుముందు పీవీ రమేశ్ తన ట్వీట్ లో ... తన తల్లితండ్రుల పట్టా భూముల్ని వారి మరణం తర్వాత మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే తహసీల్దార్ తిరస్కరించారని, ఆర్డీవో పోస్టు ద్వారా పంపిన పత్రాల్ని చూడకుండానే వెనక్కి పంపేశారని ఆరోపించారు. తన తల్లితండ్రుల భూములపై తనకు హక్కు లేకుండా చేస్తున్నారన్నారు. ఐఏఎస్ అధికారిగా ఆంధ్రప్రదేశ్ కు 36 ఏళ్ల పాటు సేవలందించిన తన పరిస్థితే ఇలా ఉంటే సామాన్య రైతుల దుస్థితి ఊహించండంటూ ఆయన ట్వీట్ లో పేర్కొన్నారు. దీంతో పీవీ రమేశ్ ట్వీట్ ఇప్పుడు సంచలనం రేపుతోంది.

# మోదీజీ.. ఇకనైనా మౌనం వీడండి: సెక్స్ కుంభకోణంపై కాంగ్రెస్



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ హాసన ఎంపీ, జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ అసభ్యకర వీడియోల వ్యవహారం కర్ణాటక రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహించడంపై కాంగ్రెస్ మండిపడుతోంది. విదేశాలకు పారిపోయిన ప్రజ్వల్‌ను తిరిగి భారత్‌కు రప్పించాలని ఆదివారం డిమాండ్ చేసింది. దీనిపై ఇకనైనా మౌనం వీడాలని ప్రధానిని కోరింది.ఈ వ్యవహారంపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ, జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖా శర్మ మౌనం వహించడంపై అఖిల భారత మహిళా కాంగ్రెస్ చీఫ్ అల్కా లాంబా మండిపడ్డారు. ప్రజ్వల్‌ను తిరిగి తీసుకొచ్చే వరకు మహిళా సంఘాలు తమ నిరసన స్వరాన్ని పెంచుతూనే ఉంటారని పేర్కొన్నారు. మహిళలకు జరిగిన అన్యాయం పట్ల పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేస్తున్నారని.. ఈ వ్యవహారంలో నిందితులపై చర్యలు తీసుకోవాలని సీఎంకు లేఖ రాశారని తెలిపారు. "సామూహిక అత్యాచారం కేసులో ప్రజ్వల్ రేవణ్ణ ప్రమేయం గురించి తెలియజేస్తూ రాష్ట్ర భాజపా అధ్యక్షుడికి ఆ పార్టీ నేత ఒకరు లేఖ రాశారు. ఈ నేరం గురించి కాషాయ పార్టీకి ముందే తెలుసు. అయినప్పటికీ అతడికి మద్దతుగా మోదీ నిలబడ్డారు. అతడిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ వ్యవహారంలో మహిళా కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఏప్రిల్ 30 ఎన్‌సీడబ్ల్యూని కలిసింది. కానీ, ఆ కమిషన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాకపోవడం ఆందోళనకరం" అని అల్కా లాంబా పేర్కొన్నారు. మరోవైపు.. ప్రజ్వల్‌ను భారత్‌కు రప్పించేందుకు 'బ్లూ కార్నర్' నోటీసులు జారీ చేసినట్లు కర్ణాటక హోంశాఖ మంత్రి పరమేశ్వర వెల్లడించారు. అందుకోసం ఇంటర్‌పోల్ సహాయం తీసుకుంటున్నట్లు తెలిపారు.

# నీట్ కటాఫ్ తగ్గే ఛాన్స్



హైదరాబాద్ : ఈ సారి నీట్ ర్యాంకులను ఫిజిక్స్ ప్రశ్నలు నిర్దేశించనున్నాయి. ఫిజిక్స్ ప్రశ్నలను ఛేదించిన వారే మంచి ర్యాంకును పొందే అవకాశం ఉన్నది.దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ యూజీ పరీక్ష ఆదివారం సజావుగా జరిగింది. ఈ పరీక్షలో ఫిజిక్స్ పేపర్ ప్రశ్నలు కఠినంగా ఉండటంతో విద్యార్థులు కాస్త ఇబ్బందిపడ్డారు. కానీ, మొత్తంమీద నీట్ పేపర్ మధ్యస్థంగా ఉన్నట్టు నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ సారి అత్యధికంగా ప్రశ్నలను ఎన్సీఈఆర్టీ సిలబస్ నుంచే ఇచ్చారు. ఎప్పుడూ కఠినంగా ఉండే కెమిస్ట్రీ సులభంగా ఉండగా, జీవశాస్త్రంలో జువాలజీ, బాటనీ సెక్షన్ల ప్రశ్నలు కూడా ఈజీగా ఉన్నట్టు విద్యార్థులు చెప్పారు. బాగా చదివిన వారు, మరీ ముఖ్యంగా ఎన్సీఈఆర్టీ పుస్తకాలు, సిలబస్ చదివిన వారు మెరుగైన స్కోర్ చేస్తారని నిపుణులు అంచనావేశారు. అయితే, నిరుటితో ఈ సారి పేపర్‌ను పోల్చితే కాస్త కఠినంగా ఉన్నట్టు లెక్చరర్లు అంచనా వేశారు.

### కటాఫ్ తగ్గే అవకాశం

ఈ సారి ఫిజిక్స్ ఆధారంగా ర్యాంకులను నిర్ణయించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గతంలోనే ప్రకటించింది. గత రెండు మూడేండ్లుగా కెమిస్ట్రీని ప్రామాణికంగా తీసుకొని ర్యాంకులను వెల్లడిస్తున్నారు. ఈ ఏడాది ఫిజిక్స్ కఠినంగా రాగా, ఈ నేపథ్యంలో ఒకే మార్కుపై ఉండే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నిరుడు 700- 720 మధ్య మార్కులు పొందిన వారు అధికంగా ఉండగా, ఈ సారి ఆ పరిస్థితి ఉండకపోవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాది కన్వీనర్ కోటా సీట్లు పెరగడం, పేపర్ కఠినంగా రావడంతో తెలంగాణలో జనరల్ కటాఫ్ 430 -440 మార్కుల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఇక రిజర్వ్‌డ్ క్యాటగిరీ విద్యార్థుల కటాఫ్ 350 వరకు ఉండొచ్చని పేర్కొంటున్నారు.

### ఓ సెంటర్‌లో ఆలస్యంగా పేపర్

నీట్ పరీక్ష సందర్భంగా పలు పరీక్షాకేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా టీచర్లు ముచ్చటించుకోవడంతో విదార్థుల ఏకాగ్రతపై ప్రభావం చూపింది. ఇక మాదాపూర్‌లో ఓ పాఠశాల సెంటర్‌లో ఇన్విజిలేటర్ 20 నిమిషాలు ఆలస్యంగా ప్రశ్నపత్రాన్నిచ్చారు. దీంతో ఆయా సెంటర్‌లోని 50 మంది విద్యార్థులు 20 నిమిషాల విలువైన సమయాన్ని కోల్పోయారు. ఇన్విజిలేటర్ వాచ్ ఆగిపోవడం, ఇది చూసుకోకుండా టీచర్ ప్రశ్నపత్రాలివ్వకపోవడంతో తమకు నష్టం వాటిల్లిందని విద్యార్థులు వాపోయారు.

# గిట్టుబాటు ధరలేక జీడిరైతు విలవిల

సీతంపేట : ఏజెన్సీలోని ఆదివాసీలకు అటవీ ఉత్పత్తుల్లో ఆర్థికంగా ఆదుకొనేది జీడి పంట అని చెప్పవచ్చు. సీతంపేట ఏజెన్సీలో గత రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యం వల్ల ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాకపోవడంతో పాటు జీడిపిందె దశలో వర్షాలకు తేనెమంచు, ఎండ తీవ్రత వల్ల జీడిపిందె రాలిపోయి, సగానికి సగం పంట దిగుబడి తగ్గిపోయిందని రైతులు వాపోతున్నారు.దీంతో పాటు గత రెండేళ్లుగా జీడిపిక్కలకు మార్కెట్ ధర లేకపోవడంతో రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. సీతంపేట ఏజెన్సీలో సుమారు 25వేల హెక్టార్లలో జీడి పంట ఉంది. ఈ పంట కొన్నిచోట్ల పంట 30శాతం కూడా దిగుబడి రాలేదు. డిసెంబర్‌లో జీడి పంట పూత దశలో వస్తుంది.ఫిబ్రవరిలో పిందె సమయంలో రెండు వర్షాలు, వడగండ్ల వాన పడడంతో పంట పువ్వు రాలింది. దీంతో పాటు తేనె మంచుతోనూ, మబ్బులతో పిందె నిలిచి పోయింది. దీంతో పాటు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పిందె రాలిపోయిం ది. దీంతో పంట దిగుబడి తగ్గిపోయిందని గిరిజన రైతులను ఆందోళన చెందుతు న్నారు.దీంతో పాటు మార్కెట్‌కు సంబంధించి నగదు రూ.50 వేలు మించి రవాణా చేయరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో నగదు బదిలీ తక్కువ కావడంతో జీడిపిక్కల మార్కెట్ ధర పడిపోయింది. కిలో రూ.110, లేదా రూ.115 మాత్రమే వ్యాపారులు విక్రయిస్తున్నారు. గతేడాది కూడా వంద రూపాయలు మించకపోవ డంతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి రాకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నగదు చెల్లింపుల్లేవన్న నెపంతో దళారులు సిండికేట్‌గా మారి జీడిపిక్కలను కారు చౌకగా కొనుగోలు చేసి లాభాలు అర్జిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీడికి



మద్దతు ధర చెల్లించి విక్రయాలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.దిగుబడి రాలేదుఈఏడాది జీడి పంట ఆశించిన స్థాయిలో దిగు బడి రాలేదు. ఐదు ఎకరాలకు గత ఏడాది ఆరు క్వింటాలు దిగుబడి వచ్చింది. ఈ ఏడాది మూడు క్వింటాలు రావడం కష్టం.అలాగే అప్పట్లో జీడి చెట్లు వేసి 42 ఏళ్లయింది. చెట్లు ముదిరి పోవడంతో కాపు తగ్గింది. దీంతో పాటు ప్రకృతి వైపరీత్యం వల్ల పంట తగ్గింది. మార్కెట్ ధర కూడా లేదు.నిమ్మక నారాయణరావు, కంబగూడ గిరిజనుడు.కిలో రూ.200 చొప్పున కొనుగోలు చేయాలిగిరిజనులు శ్రమించు జీడి పిక్కలు సేకరిం చినా దళారులు సిండికేట్‌గా మారి మార్కెట్ ధర కల్పించక పోవడంతో నష్టాలు చవి చూడాల్సి వస్తు ంది. అధికా రులు స్పందించి రూ.200 చొప్పున కిలో జీడి పిక్కలుకొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఆరిక భాస్కర్ రావు,సిపిఎం మండల కార్యదర్శి, సీతంపేట.

# మహిళలకు, నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. రాహుల్ గాంధీ కీలక హామీ



న్యూఢిల్లీ : ఈ పార్లమెంట్ ఎన్నికలు అత్యంత కీలకమైనవని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా రాహుల్ గాంధీ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇండియా, ఎన్డీఏ కూటములకు మధ్య జరుగుతున్న ఈ లోక్సభ ఎన్నికలు అత్యంత కీలకమైనవని అన్నారు. ఒకవైపు రాజ్యాంగాన్ని పరిరక్షించే ఇండియా కూటమి ఉంది. మరోవైపు రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్న ఎన్డీఏ కూటమి ఉందని అన్నారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే తప్పకుండా రాజ్యాంగాన్ని మార్చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు.రాజ్యాంగాన్ని మార్చడమే గాకుండా.. రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నట్లు వెల్లడించారు. పేదల హక్కులను హరించి.. ధనికులకు ప్రయోజనం చేకూర్చడమే బీజేపీ లక్ష్యమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా మహిళలకు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది.. ప్రజల పక్షాన ఆలోచించి పనిచేస్తుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి గ్రాడ్యుయేటు ఉద్యోగం ఇస్తామని భరోసా ఇచ్చారు ఆదివాసీల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కులగణన, ఆర్థిక సర్వే చేస్తామని చెప్పారు. సంపన్న వర్గాల కోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు.

# ప్రచారాలలో ట్రాక్ మార్చిన వైయస్ జగన్.ఓటర్లను ఆకర్షించే దిశగా అడుగులు.!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు మరో ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఎన్నికల ప్రచారానికి 6 రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో ఈ గోల్డెన్ టైమ్ ని జాగ్రత్తగా వాడుకునేందుకు రాజకీయ నేతలు పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు.ఈ నేపథ్యంలోనే తాజాగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన ప్రసంగంలో పదును పెంచినట్లుగా తెలుస్తుంది. అయితే వాస్తవానికి జగన్ ప్రసంగాలు గతంలో చాలా రొటీన్ గా ఉండేవి కానీ ఇటీవల చూస్తే దూకుడు పెరిగినట్లుగా కనిపిస్తోంది. అంతేకాక ఇంట్రెస్టింగ్ మేటర్ ను సబ్జెక్ట్ గా చేసుకొని ప్రజలకు తెలియజేస్తున్నారు. అయితే ఇప్పటివరకు జగన్ ప్రారంభించిన సిద్ధం సభలనుండి బస్సు యాత్ర దాకా ఒకే ఒక్క అంశంపై మాట్లాడుతూ వచ్చారు. అవే సంక్షేమ పథకాలు. సంక్షేమ పథకాలు కావాలంటే మాకు ఓటు వేయండి అంటూ మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండి అంటూ చెప్పుకొచ్చారు. అయితే వాస్తవానికి ఈ డైలాగ్ మొదటలో డేరింగ్ అండ్ డాషింగ్ గా అనిపించింది.

### పథకాలు అందని వారి పరిస్థితి

అయితే ప్రచారాలలో జగన్ ఈ విధంగా చెప్పుకొస్తున్నప్పటికీ పథకాలు అందని వారు మాత్రం మాకు మంచి జరగలేదంటూ చెప్పటం మొదలుపెట్టారు. అంతేకాక సంక్షేమ పథకాలు అందిన వారు కూడా జగన్ కు ఓటు వేస్తారా అంటే ,చంద్రబాబు కూటమి అందిస్తున్న రెట్టింపు హామీల వలలో పడే అవకాశం కనిపిస్తుంది.

### విపక్షాల విమర్శలు..

ఇలాంటి క్రమంలోనే విపక్ష పార్టీలు కూడా ఆంధ్రప్రదేశ్ లో జగన్ బటన్ నొక్కుడు తప్ప చేసేదేం లేదంటూ విమర్శలు చేస్తూ వస్తున్నారు. అలాగే ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పుకొస్తున్నారు. దీంతో ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో చేసిన సర్వేలలో ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కూడా ప్రచారాలలో సంక్షేపం పథకాలను పట్టుకుని వేలాడితే దెబ్బతినే అవకాశం ఉందని జగన్ భావించినట్లుగా తెలుస్తుంది.

### ట్రాక్ మార్చిన జగన్

దీంతో ఇప్పటివరకు పథకాలపై ఫోకస్ చేసిన జగన్ తాజాగా ఏపీ అభివృద్ధి గత ఐదేళ్లలో ఏం జరిగిందనేది కూడా పూసగుచ్చినట్లు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరులో జరిగిన ప్రచారాలలో దాదాపు జగన్ గంటసేపు ప్రసంగించారు. ఈ నేపథ్యంలోనే జగన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పాఠశాలలు ఆసుపత్రులు అభివృద్ధి చేశామని , నాణ్యమైన విద్య వైద్యాన్ని అందిస్తున్నామని జగన్ తెలియజేశారు. అలాగే శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో సూపర్ స్పెషల్ హాస్పిటల్ నిర్మించామని ,అలాగే ఉద్దానికి వంశధార ద్వారా ఎత్తిపోతల పథకంతో దాదాపు 1000 కోట్ల రూపాయిలు ఖర్చు చేసి తాగునీటి సదుపాయం అందించినట్లుగా తెలియజేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 15 మెడికల్ కాలేజీలు , 4 పోర్ట్స్ , భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ,ఫిషింగ్ హార్బర్లు ఇలా ఎన్నో నిర్మాణాలు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు.

# వడదెబ్బతో స్పృహ కోల్పోయిన వ్యక్తికి నీళ్లు తాగించకండి - కేంద్ర ఆరోగ్య శాఖ కీలక సూచన



అమరావతి : వడదెబ్బ తగిలితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కేంద్ర ఆరోగ్య శాఖ ఓ ప్రకటన చేసింది. ఆ సమయంలో చేయకూడనివి ఏంటో కూడా వివరించింది.వడదెబ్బ తగిలి స్పృహ కోల్పోయిన వ్యక్తికి చాలా మంది వెంటనే నీళ్లు తాగించే ప్రయత్నం చేస్తారు. ఇది చాలా ప్రమాదకరం అని వెల్లడించింది ఆరోగ్య శాఖ. ఎవరైనా స్పృహలో లేనప్పుడు నీళ్లు తాగించకూడదని స్పష్టం చేసింది. రానున్న రోజుల్లో వడగాలులు తీవ్రతరమయ్యే ప్రమాదముందని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది."వడగాలులు తీవ్రతరమవుతున్నాయి. మనం ముందస్తు జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి. వడగాలులతో ఎప్పుడైనా మీకు ఇబ్బందిగా అనిపిస్తే వెంటనే రీహైడ్రేట్ అయ్యేందుకు నీళ్లు ఎక్కువగా తీసుకోండి. వదులుగా ఉన్న దుస్తులే వేసుకోండి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలి. శరీరం అంతా కోల్డ్ స్పాంజింగ్ చేయాలి. స్పృహలో లేకపోతే మాత్రం బలవంతంగా నీళ్లు తాగించే ప్రయత్నం చేయొద్దు"సాధారణంగా స్పృహలో లేని వ్యక్తి నీళ్లు మింగే స్థితిలో ఉండదు. అలాంటప్పుడు బలవంతంగా నీళ్లు తాగిస్తే అవి నేరుగా కడుపులోకి కాకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతాయి. అదే జరిగితే న్యుమోనియా వచ్చే ప్రమాదముంది. శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది తలెత్తుతుంది. అంతే కాదు. ఇలాంటి స్థితిలో నీళ్లు తాగిస్తే రక్తనాళాల్లో ఎలక్ట్రోలైట్ల అసమతుల్యతకు దారి తీస్తుంది. ఫలితంగా గుండె కొట్టుకునే తీరు మారడంతో పాటు ఫిట్స్ వచ్చే ప్రమాదమూ ఉంది. పైగా ఇలా నోటి ద్వారా నీళ్లు అందించి రీహైడ్రేషన్ చేయాలని చూస్తూ కూర్చుంటే ఫస్ట్ ఎయిడ్ అక్కడితోనే ఆగిపోతుంది. వైద్యం అందించడానికి ఆలస్యమైపోతుంది. ఇది పూర్తిగా ఆ వ్యక్తి స్పృహ కోల్పోయే ప్రమాదానికి దారి తీస్తుంది. వడదెబ్బ తగిలినప్పుడే కాకుండా ఓ వ్యక్తి ఎప్పుడు ఇలా స్పృహ కోల్పోయినా బలవంతంగా నీళ్లు ఇవ్వకూడదని వైద్యులు సూచిస్తున్నారు. స్పృహ కోల్పోయిన వ్యక్తి కోమాలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. గాలి వెలుతురు ధారాళంగా ఉన్న చోట ఆ వ్యక్తిని ఉంచాలి. తలను నెమ్మదిగా ఓ వైపు వాల్చాలి. ఆ వ్యక్తి శ్వాస తీసుకుంటున్నాడా లేదా అన్నది గమనించాలి. ఏదైనా సమస్య అనిపిస్తే వెంటనే CPR చేయాలి.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

# PM Modi's announcement of Rs 10,000 crore for Bhutan includes India's support for its economic stimulus package

Thimphu [Bhutan] : Foreign Secretary Vinay Kwatra said that Prime Minister Narendra Modi's announcement to provide Rs 10,000 crore to Bhutan for supporting its 13th five-year plan includes India's support for its economic stimulus package.While addressing a special briefing on PM Modi's State Visit to Bhutan, Kwatra noted that India has been the largest development partner of Bhutan since the inception of Bhutan's next five year plan process. He recalled that India had given support of Rs 5000 crore for Bhutan's 12th five year plan.Kwatra said, "Another very significant outcome for India-Bhutan relationship from this ongoing state visit of Prime Minister was the announcement by Prime Minister that the government of India will be supporting the 13th five year plan of Bhutan to the tune of Rs 10,000 crore. This assistance for the 13th five year plan of 10,000 crores also includes India's support for Bhutan's economic stimulus package. As you are aware, India has been the largest development partner of Bhutan since the inception of Bhutan's next five year plan process.""Just to give a comparative frame of reference for the 12th five year plan, the total support provided was 5000 crores. So, the quantum announced by the honourable Prime Minister today in the public event as also in the private conversation is double of what was announced for the previous five year plan. And this is again a manifestation of one clear strength of our partnership and also manifestation of our commitment to step up our support for the 13th five year plan which essentially is a very important segment of bilateral cooperation between the two systems between the two peoples. Also, our assistance is a very crucial part of our partnership. And what it does most importantly is allow both the countries to push forward our bilateral engagement in the areas of common priorities," he added.Earlier in the day, Prime Minister Narendra Modi has announced that India will provide support of Rs 10,000 crores to Bhutan over the next five years.In his address at Tendrelthang Festival Ground in Thimphu, PM Modi said, "We will work on new possibilities in connectivity, infrastructure, trade and energy sector between India and Bhutan. There should be a new airport for better air connectivity, new rail links between Gelephu to Kokrajhar, Samtse to Banarhat, operation of waterways through Brahmaputra, we will soon see these completed rapidly. Integrated Check Posts will also be built to further strengthen the trade infrastructure.""As always, there will be our full cooperation and support for the Thirteenth Five Year Plan of the Government of Bhutan. I would also like to announce to my brothers and sisters of Bhutan that the Government of India will provide a support of Rs 10 thousand crore in this direction in the next five years," he added.PM Modi, who is on a two State visit to Bhutan on Friday, said that the aspirations and goals of the youth of India and Bhutan are similar and assured the Himalayan country of support at Believe successful."

# 3 Independent MLAs who voted for BJP in Rajya Sabha polls submit resignation

Shimla,: Three Independent MLAs in Himachal Pradesh, who had voted in favour of the BJP candidate in the recent Rajya Sabha elections, submitted their resignation to the Assembly secretary on Friday, and trained their guns on Chief Minister Sukhvinder Singh Sukhu.One of them told reporters that they would join the BJP and contest elections on its ticket.The three MLAs -- Ashish Sharma (Hamirpur constituency), Hoshiyar Singh (Dehra) and K L Thakur (Nalagarh) -- reached Shimla Friday, and accompanied by leader of the opposition Jai Ram Thakur and other BJP MLAs, submitted their resignation to Assembly secretary Yash Paul Sharma."We have submitted our resignation. We will join the BJP and contest elections on its ticket," Hoshiyar Singh told reporters. Speaker Kuldeep Singh Pathania said the Independent MLAs have submitted their resignation and have not cited the reason. Necessary procedure would be followed in the matter, he added.All the three Independents had



